https://teluguislam.net



# اَلتَّوْحِيْدُ فِى الذَّاتِ

# 7. అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడు

ధార్మిక అంశం28: అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడు, ఒంటరివాడు, అద్వితీయుడు, అతనికి భార్యా బిడ్డలు, తల్లిదండ్రులు ఉండరు.

ధార్మిక అంశం 29: అల్లాహ్ సర్వలోకాల్లోని ఏ వస్తువులోనూ సమైక్యం కాలేదు. ఆయన ఏ వస్తువు యొక్క భాగము కాదు. అనగా సర్వలోకాల్లోని ఏ వస్తువైనా- జీవియైనా సరే, నిర్జీవియైనాసరే అల్లాహ్ యందు సమైక్యం కాలేదు, ఏ వస్తువైనా సరే అల్లాహ్ యొక్క భాగం కాదు.

﴿ قُلْ هُوَ اللّٰهُ أَحَدٌ ۝ أَللّٰهُ الصَّمَدُ ۝ لَمْ يَلِدْ وَلَمْ يُوْلَدْ ۝ وَلَمْ يَكُنْ لَّهُ كُفُوًا أَحَدٌ ۝ ﴾ (١١٢:١-٤)

అనువాదం: అల్లాహ్ ఈ విధంగా ఆదేశించెను: ఓ ప్రవక్తా! ఇలా ప్రకటించుము: అల్లాహ్ ఒక్కడే సత్య దేవుడు, అల్లాహ్ ఒంటరివాడు, అల్లాహ్ ఇతరుల అవసరం లేనివాడు. అల్లాహ్ ఎవరినీ కనలేదు- అల్లాహ్‌కు బిడ్డలుండరు, అల్లాహ్‌ను ఎవరూ కనలేదు- అల్లాహ్‌కు తల్లిదండ్రులుండరు. అల్లాహ్‌కు సరి సమానులెవరూలేరు. (సూరయే ఇఖ్లాస్ 1-4)

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ قَالَ اللّٰهُ كَذَّبَنِي ابْنُ آدَمَ وَلَمْ يَكُنْ لَهُ ذٰلِكَ وَشَتَمَنِي وَلَمْ يَكُنْ لَهُ ذٰلِكَ فَأَمَّا تَكْذِيبُهُ إِيَّايَ فَقَوْلُهُ لَنْ يُعِيدَنِي كَمَا بَدَأَنِي وَلَيْسَ أَوَّلُ الْخَلْقِ بِأَهْوَنَ عَلَيَّ مِنْ إِعَادَتِهِ وَأَمَّا شَتْمُهُ إِيَّايَ فَقَوْلُهُ اتَّخَذَ اللّٰهُ وَلَدًا وَأَنَا الْأَحَدُ الصَّمَدُ لَمْ أَلِدْ وَلَمْ أُولَدْ وَلَمْ يَكُنْ لِي كُفُوًا أَحَدٌ رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: అబూ హురైరా (రజియల్లాహు అన్హు) ఇలా ఉల్లేఖించారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఇలా తెలిపారు: సత్య దేవుడైన అల్లాహ్ ఈ విధంగా

https://teluguislam.net



పలికెను: మానవుడు నేను చెప్పేది నిజం కాదని చెప్పి తప్పుపడుతున్నాడు, కానీ ఇలా చేయటం అతనికి తగదు: మానవుడు నన్ను తిడుతున్నాడు; కానీ ఇలా చేయటం అతనికి తగదు. అతడు నా మాటను తప్పని చెప్పే దేమిటంటే నేనతని విచారణ కొరకు అతన్ని పునర్జీవింపజేయలేనని పలుకుతున్నాడు. కానీ అతన్ని మొదటిసారి సృష్టించటం అసాధ్యం కానప్పుడు, అతని పునర్జీవింపజేయటం నాకు అసాధ్యం కాజాలదు. అతడు తిట్టేది యెలాగంటే అల్లాహ్‌కు పిల్లలున్నారని అతడు పలుకుతున్నాడు. కానీ యదార్థానికి నేను ఒంటరివాడను, అతీతుడను, నేనెవరినీ కనలేదు. నాకు బిడ్డలుండరు. నేనెవరికీ జన్మించ లేదు- నాకు తల్లిదండ్రులుండరు, నాకు సరి సమానులెవరూ లేరు.

(బుఖారీ గ్రంథం)[1]

**ధార్మిక అంశం30:** అల్లాహ్ యొక్క ఉనికి శాశ్వతమైనది, అనాదియైనది, తొలి నుండి ఉన్నది, అల్లాహ్ నిత్యజీవి, అల్లాహ్ ఉనికికి అంతం ఉండదు.

**ధార్మిక అంశం 31:** ఈ లోకంలో అల్లాహ్‌ను చూడటం మానవ దృష్టికి సాధ్యం కాదు, కానీ అతని శక్తి సర్వ వస్తువుల యందు స్పష్టంగా కాన వస్తుంది.

هُوَ الْأَوَّلُ وَ الْآخِرُ وَ الظَّاهِرُ وَالْبَاطِنُ وَ هُوَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ۝

అనువాదం: "అల్లాహ్ ఉనికి అనాదియైనది. అల్లాహ్ ఉనికి శాశ్వతమైనది, అల్లాహ్ ఉనికి అతి బహిరంగమైనది కానీ దృష్టికి కనపడని అగోచర గుణం కలిగి ఉంది. అల్లాహ్‌కు సర్వ వస్తువుల గురించి తెలుసు."

عَنْ سُهَيْلٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كَانَ أَبُو صَالِحٍ يَأْمُرُنَا إِذَا أَرَادَ أَحَدُنَا أَنْ يَنَامَ أَنْ يَضْطَجِعَ عَلَى شِقِّهِ الْأَيْمَنِ ثُمَّ يَقُولُ: اللّٰهُمَّ رَبَّ السَّمَاوَاتِ وَرَبَّ الْأَرْضِ وَرَبَّ الْعَرْشِ الْعَظِيمِ رَبَّنَا وَرَبَّ كُلِّ شَيْءٍ فَالِقَ الْحَبِّ وَالنَّوَى وَمُنْزِلَ التَّوْرَاةِ وَالْإِنْجِيلِ وَالْفُرْقَانِ أَعُوذُ بِكَ مِنْ شَرِّ كُلِّ شَيْءٍ أَنْتَ آخِذٌ بِنَاصِيَتِهِ اللّٰهُمَّ أَنْتَ الْأَوَّلُ فَلَيْسَ قَبْلَكَ شَيْءٌ وَأَنْتَ الْآخِرُ فَلَيْسَ بَعْدَكَ شَيْءٌ وَأَنْتَ الظَّاهِرُ فَلَيْسَ فَوْقَكَ شَيْءٌ وَأَنْتَ الْبَاطِنُ فَلَيْسَ دُونَكَ شَيْءٌ اقْضِ عَنَّا الدَّيْنَ وَأَغْنِنَا مِنَ الْفَقْرِ وَكَانَ يَرْوِي ذَلِكَ عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ رَوَاهُ مُسْلِمٌ (١)

అనువాదం: సుహైల్ అబూస్వాలిహ్ నుండి అబూస్వాలిహ్

---

1) కితాబుత్తఫ్సీర్

https://teluguislam.net



అబూహురైరా నుండి ఉల్లేఖించినదేమనగా అబూహురైరా (రజియల్లాహు అన్హు) ఇలా పలికారు: సత్య దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఇలా బోధించారు: ఎవరైనా సరే నిద్ర పోదలచుకున్నపుడు తన కుడి ప్రక్కపై పడుకుని ఇలా పలకాలి: ఓ అల్లాహ్! భూమ్యాకాశాలకు ప్రభువా! మహోన్నతాసనానికి ప్రభువా! ఓ మా ప్రభువా! ఓ సర్వానికి ప్రభువా! బీజముల నుండి విత్తనముల నుండి మొక్కలను, వృక్షములను మొలిపించువాడవా! తౌరాత్, ఇంజీల్ మరియు పవిత్ర ఖుర్‌ఆన్‌ను అవతరింప జేసిన ఓ ప్రభువా! ప్రతి వస్తువు నీ ఆధీనంలో ఉంది. కాబట్టి నీవు ప్రతి వస్తువు యొక్క కీడు నుండి నన్ను రక్షించి శరణునిమ్ము. నీవు అనాదియైన ఉనికి గలవాడవు. నీకు మునుపు యెవరూ లేరు, నీవు శాశ్వత ఉనికి గలవాడవు! కాబట్టి నిత్యం ఉంటావు, అంతం ఉండదు, నీ ఉనికి బహిరంగమైనది, నిన్ను మించిన బహిరంగ వస్తువేమీ లేదు. నీ ఉనికి ఆగోచరమైనది, నీ ఉనికిని మించిన ఆగోచర వస్తువేమి లేదు. ఓ అల్లాహ్! మా రుణాలను తీర్చుము. మా పేదరికాన్ని దూరం చేయుము. (ముస్లిం గ్రంథం)[1]

## ధార్మిక అంశం32: అల్లాహ్ ఆకాశాలపై గల మహోన్నతాసనం పై ఆసీనుడై ఉన్నాడు.

﴿ اَللّٰهُ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَ الْأَرْضَ وَ مَا بَيْنَهُمَا فِيْ سِتَّةِ أَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ مَا لَكُمْ مِّنْ دُوْنِهٖ مِنْ وَّلِيٍّ وَّ لَا شَفِيْعٍ أَفَلَا تَتَذَكَّرُوْنَ ﴾ (٣٢:٤)

అనువాదం: వాస్తవ మేమిటంటే అల్లాహ్ సర్వాకాశాలను, భూమిని మరియు వాటి మధ్య నున్న ప్రతి వస్తువును ఆరు దినములలో సృజించెను. ఆ తర్వాత మహోన్నతాసనంపై ఆసీనుడయ్యెను. అల్లాహ్ తప్ప వేరే యెవరూ సంరక్షకులు కాజాలరు, యెవరూ ఆయన యెదుట సిఫారసు చేయలేరు. ఇంత వివరంగా బోధించినా మీరు యదార్థాన్ని గ్రహించరా? (సూరయే సజ్దా: 4)

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ يَتَنَزَّلُ رَبُّنَا تَبَارَكَ وَتَعَالَى كُلَّ لَيْلَةٍ إِلَى السَّمَاءِ الدُّنْيَا حِينَ يَبْقَى ثُلُثُ اللَّيْلِ الْآخِرُ يَقُولُ مَنْ يَدْعُونِي فَأَسْتَجِيبَ لَهُ مَنْ يَسْأَلُنِي فَأُعْطِيَهُ مَنْ يَسْتَغْفِرُنِي فَأَغْفِرَ لَهُ رَوَاهُ الْبُخَارِيُّ (١)

1) కితాబుజ్జిక్రి వద్దు ఆ

https://teluguislam.net



అనువాదం: అబూ హురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య ప్రవక్త ముహమ్మద్ ఈ విధంగా పలికారు: ప్రతి రాత్రి ఉష:కాలమున, అనగా రాత్రిలో మిగిలి ఉండే సమయాన, మనందరి ప్రభువైన అల్లాహ్ మనకు కనిపిస్తున్న ఆకాశానికి దిగి వచ్చి ఈ విధంగా పిలుపునిస్తాడు. ఎవరైనా సరే నన్ను ప్రార్థిస్తే నేను ఆలకించి, బదులు పలుకుతాను, ఎవరైనా సరే అవసరాలు తీరటం కోసం నన్ను పిలిస్తే, నేను వారి అవసరాలన్నీ తీరుస్తాను, ఎవరైనా సరే నన్ను క్షమాపణ కోరితే నేను వారిని క్షమిస్తాను.

(బుఖారీ గ్రంథం)[1]

**ధార్మిక అంశం33: స్వర్గ వాసులు పరలోకంలో సత్యదేవుడైన అల్లాహ్‌ను స్వయంగా తమ కనులతో చూడగలరు.**

وُجُوهٌ يَوْمَئِذٍ نَاضِرَةٌ ٥ إِلَى رَبِّهَا نَاظِرَةٌ ٥ (٧٥:٢٢-٢٣)

అనువాదం: "విచారణ దినమున అనేక ముఖాలు వికసించి, ఉత్సాహంగా, ప్రకాశవంతంగా ఉంటాయి. ఆ ముఖాలు తమ ప్రభువైన అల్లాహ్‌ను చూస్తూ ఉంటాయి."

(ఖియామా: 22-23)

عَنْ جَرِيرِ بْنِ عَبْدِ اللهِ قَالَ كُنَّا جُلُوسًا عِنْدَ النَّبِيِّ ﷺ إِذْ نَظَرَ إِلَى الْقَمَرِ لَيْلَةَ الْبَدْرِ قَالَ إِنَّكُمْ سَتَرَوْنَ رَبَّكُمْ كَمَا تَرَوْنَ هَذَا الْقَمَرَ ، لاَ تُضَامُّونَ فِي رُؤْيَتِهِ رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: జరీర్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ఒక రోజు నేను మరియు ఇతర స్నేహితులు కలసి దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారి వద్ద కూర్చుని ఉన్నాము. ఆ రాత్రి సమయాన ప్రవక్త ముహమ్మద్ పున్నమి చంద్రుని చూసి ఇలా పలికారు: మీరు ఈ పున్నమి చంద్రుని చూస్తున్నట్లే అంతిమ దినాన మీ ప్రభువైన అల్లాహ్‌ను చూడగలరు. ఆ విధంగా చూడటం మీ కొరకు అతి సులభమే అవుతుంది, కానీ కష్ట కార్యం కాజాలదు.

(బుఖారీ గ్రంథం)[2]

వివరణ: ఇహ లోకంలో ఎవరైనాసరే అల్లాహ్‌ను చూడలేరు. అంతేకాక, దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) కూడ ఇహ లోకంలో అల్లాహ్‌ను చూడలేదు. ప్రవక్తగారి ధర్మపత్ని ఆయిషా (రజియల్లాహు అన్హా) ఇలా స్పష్టపర్చారు. దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇహలోకంలో తమ ప్రభువైన అల్లాహ్‌ను చూశారని ఎవరైనా వాదిస్తే,

1) కితాబుద్దఅవాత్ 2)కితాబుత్తౌహీద్

https://teluguislam.net



అతడు అసత్యం పలుకుతున్నాడని తెలుసుకోండి.

(బుఖారీ, ముస్లిం)

అంతేకాక దివ్య ఖుర్ఆన్ లో పేర్కొనబడిన ప్రవక్త మూసా యొక్క వృత్తాంతం కూడ పైన పేర్కొన్న యదార్థాన్ని ధృవీకరిస్తుంది

(అరాఫ్: 143)

అల్లాహ్ యొక్క ఏక దైవత్వ విశ్వాసానికి విరుద్ధమైన కొన్ని తప్పుడు నమ్మకాలు:

1. దేవదూతలు, ప్రవక్తలు లేక ఇతర వ్యక్తులు ఎవరైనా సరే అల్లాహ్‌కు బిడ్డలని నమ్మటం లేక అల్లాహ్ యొక్క భాగమని, లేక అల్లాహ్ యొక్క కాంతి నుండి సృజింపబడెనని నమ్మటం ధర్మవిరుద్ధం, మహాపాపం మరియు బహు దైవారాధన అవుతుంది.

2. అల్లాహ్ గురించి త్రిదైవ విశ్వాసం ఉంచటం, అనగా ఒకే దేవుడు ముగ్గురు దేవుళ్లుగా మారెనని, ముగ్గురు దేవుళ్ల ఒకే దేవునివలె మారినారని నమ్మటం ధర్మ విరుద్ధం, మహాపాపం, బహుదైవారాధన అవుతుంది.

3. మహోన్నత దేవుడైన అల్లాహ్ లోకంలోని ప్రతి వస్తువులో ఉన్నాడని నమ్మటం ధర్మవిరుద్ధం, మహాపాపం, బహుదైవారాధన అవుతుంది.

4. మానవుడు అల్లాహ్ యందు విలీనం- సమైక్యం అవుతాడని నమ్మటం ధర్మ విరుద్ధం, మహాపాపం, బహుదైవారాధన అవుతుంది.

5. అల్లాహ్ తన దాసుల యందు విలీనం- సమైక్యం అవుతాడని నమ్మటం ధర్మ విరుద్ధం, మహాపాపం, బహుదైవారాధన అవుతుంది. (ఈ ఐదింటి ఆధారాల కొరకు ధార్మిక ఆదేశాలు: 28-29 చూడండి).